టి. చంద్రశేఖర రెడ్డి

'చిత్రహింస'

(మినీకథ)

డి.యస్.పి సత్యనారాయణకు ఉదయం నుంచీ చల్చేంత చికాగ్గా, చిరాగ్గా ఉంది. పలకరిస్తే చాలు పైరయిపోతున్నాడు. ఇంట్లో భార్యా పిల్లలు పొద్దున ఆయన దగ్గరకు రావాలంటే గజగజా వణికిపోయారు ఎండాకాలమయినా. ఇపుడు హెడ్ క్వార్టర్స్‌లో స్టాఫ్ పరిస్థితి కూడా ఇంచుమించు అలానే ఉంది.

పైన ఫాన్ ఫుల్‌స్పీడ్లో తిరుగుతోంది. అయినా ఆయనమదుటిమీద చెమటచుక్కలు ఆరటంలేదు.

కళ్ళు మూసుకుని సత్యనారాయణ సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు. ఎంత తలబద్దలు కొట్టుకున్నా ఏంచేయాలో బోధపడటంలేదు.

"గుడ్‌మార్నింగ్"—

పలకరింపు విని ఉలిక్కిపడి కళ్లు తెరిచాడు సత్యనారాయణ.

ఎదురుగా చిరునవ్వు చిందిస్తూ ఆదిత్య.

ఈ మాగపుడికి ఎంత ఉపద్రవం వచ్చిపడ్డా చీమకుట్టినట్లయినా ఉండదు. ముఖంలో చిరునవ్వు చెక్కుచెదరదు. ఎలా ఉండగలడో అంత కూల్‌గా—

అంత చికాకులోనూ ఆదిత్యని మనసులో మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు సత్యనారాయణ.

"ఏంటిదంత థాట్‌ఫుల్‌గా ఉన్నారు- ఎనీ ప్రాబ్లెమ్- కెన్ ఐ హెల్ప్ యూ" అడిగాడు ఆదిత్య.

ఆదిత్య న్యూ రిక్రూటీ. ప్రస్తుతం ప్రొబేషన్‌లో ఉన్నాడు. చాకులాంటి కుర్రాడు- కొద్దిరోజుల్లోనే అందరి మెప్పు సంపాదించుకున్నాడు.

"భూషణం కేసే- తబరాప్పిగా తయారయింది. ఏ రకంగా ప్రయత్నం చేసినా వీరన్న నోటినుంచి నిజం చెప్పించలేకపోతున్నాం. కేసు నిలబడాలంటే వీరన్న సాక్ష్యం చాలా ముఖ్యం. అతడొక్కడే ఆ హాన్ మర్డరింగ్‌కి ఐ విట్నెస్— కాని ఏం లాభం? అతడు కమిట్ కావటంలేదు" భారంగా అన్నాడు సత్యనారాయణ.

ఓ నిమిషంసేపు ఆలోచించేడు ఆదిత్య. సిగరెట్ బట్ ఆష్‌ట్రేలో నొక్కి లేచాడు.

"నన్నొకసారి వీరన్నని చూడనివ్వండి" అడిగేడు సత్యనారాయణని.

ఇద్దరూ సెల్‌లోకి నడిచారు.

* * *

ఎంత వొద్దనుకున్నా ఆదిత్యకు వీరన్నే గుర్తొస్తున్నాడు.

వేళ్ళమీదా, మోకాలిమీదా లాఠీ దెబ్బలు- వొంటిమీద బ్లేడుతో గీతలు- చర్మం అక్కడక్కడ వొలిచి ఉప్పూ,కారం అద్దినగుర్తులు, గోళ్ళక్రింద చిగుళ్ళలో సూదులు గుచ్చితే ఏర్పడ్డ రక్తం మరకలు- వీపుమీద కొరడా దెబ్బలు- క్లిప్‌లు తగిలించగా పూర్తిగా పూడిపోయిన కనురెప్పలు-

వీరన్న వొంటిమీద చిత్రహింసకు గురికాని చోటులేదు. ఒంటిలో అతి సున్నితమైనఅంగాలు సైతం థర్డ్‌డిగ్రీ మెథడ్స్‌కు లొంగలేదు. టార్చరింగ్‌కు పరాకాష్టవరకు వెళ్ళినా పెదవి విప్పలేదు. సామాన్యమైన మనిషి కాదతడు.

"హాట్సాఫ్ టు యువర్ రెసిస్టివిటీ" మనసులోనే అనుకున్నాడు ఆదిత్య.

* * *

"ఇదిగోండి! వీరన్న తన స్వహస్తాల్తో రాసిచ్చిన స్టేట్‌మెంట్-"

సత్యనారాయణ చేతికి కాగితాలందించాడు ఆదిత్య.

షాక్ తిన్నట్లు, నమ్మలేనట్లు వొక్షణంపాటు చూసి- కాగితాల్లోకి చూశాడు సత్యనారాయణ.

ఇది కలా- నిజమా-

ఎన్నిరకాల చిత్రవధలకీ చలించని వీరన్న స్టేట్‌మెంటు రాసిచ్చాడా-

ఆదిత్యవైపు మెచ్చుకోలుగా చూసాడు.

"హాట్సాఫ్ టు యూ మిస్టర్ ఆదిత్యా- మేమెవ్వరం సాధించలేనిది మీరెలా..."

సత్యనారాయణ మాట పూర్తి కానివ్వలేదు.

"సింపిల్!- బలవంతాన లాక్కెళ్ళి ఈరోజే రిలీజయిన కొత్త తెలుగు సినిమా వొకటి చూపెట్టాను. అలికిష్టంమీద సినిమాని ఇంటర్వెల్ వరకూ చూడగలిగాడు. తరువాత ఆ "చిత్ర"హింస భరించలేక లొంగిపచ్చాడు"

పూర్తిచేశాడు ఆదిత్య. *

అప్లికేషన్లు కోరబడుచున్నవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రిజిష్టరు చేయబడినది. ESTD : 1979

ఉద్యోగములు : 1) Clerks 2) Cashiers 3) Accountants 4) Field Man 5) Field Assistant 6) Sub Assistant 7) Sugar cane Assistant 8) Field Maistry 9) Craft Teachers

విద్యార్హత : 7 th Pass to S.S.C., Inter, Degree Pass or Fail

జీతం:- రూ. 480/-ల నుండి రూ. 720/-ల వరకు పొందవచ్చును. పై విద్యార్హతలు కలవారు అగ్రికల్చర్/అకౌంటెన్సీ కోర్సులందు రెగ్యులర్/పోస్టు ద్వారా శిక్షణ పొంది శిక్షణానంతరం జరుగు ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులయిన వారు పై ప్రభుత్వోద్యోగములలో నియమింపబడుటకు అర్హులగుదురు. రెగ్యులర్ విద్యార్థులకు భోజన, హాస్టలు వసతి కలదు. దరఖాస్తుఫారం, పూర్తి వివరములకు 12 రోజుల లోగా రూ. 5/-లు దిగువ అడ్రసుకు ఎం. ఓ. ద్వారా పంపి పొందవచ్చును.

PRINCIPAL, S.N.A.T. TRAINING INSTITUTE,
ADDANKI - 523 201 Prakasam District (A. P.)

కాపీరైటు

రామ్మూర్తి తను మొదటిసారి రాసిన కథను తీసుకుని ఒక పత్రికాఫీసుకు వెళ్ళాడు. ఎడిటర్ అతను ఇచ్చిన కథ చదివి పక పక నవ్వటం మొదలు పెట్టాడు.

రామ్మూర్తికాయన అలా ఎందుకు నవ్వుతున్నాడో అర్థం కాలేదు.

"ఎందుకు సార్ నవ్వుతున్నారూ ?" అనడిగాడు అమాయకంగా ఎడిటర్‌ని.

ఆయన నవ్వటం ఆపి- "ఏం లేదయ్యా.... ఈ కథ నేను వ్రాసిందే ! నా కథ కాపీ చేసి నా దగ్గరకే తీసుకుని వచ్చావు.... అందుకని నవ్వొచ్చింది" అన్నాడు.

అందుకు రామ్మూర్తి ఏం తొణక్కుండా- "అదేమో నాకు తెలియదు కాని సార్....ఈ కథ మా నాన్నగారి ఫైల్లో దొరికితే కాపీచేసి తీసుకొచ్చిన మాట నిజమే. ఆయన ఒకప్పుడు పేరున్న రచయిత లెండి !" అన్నాడు.

అదివింటూ ఎడిటర్ మొహం అదోలా అయిపోయింది.

"మీ నాన్నగారి పేరు ?"- అడిగాడు రామ్మూర్తిని తడారిపోతున్న కంఠంతో.

"సదానందమూర్తి గారండి !" చెప్పాడు రామ్మూర్తి.

ఎడిటర్ గతుక్కుమన్నాడా పేరు వింటూ. పదిహేనేళ్ళక్రితం ఆ రచయిత కథ కాపీ చేసి అయన మొదటిసారిగా రచయిత ముద్ర వేసుకున్నాడు ! *

జి. ఎస్. సూరి